ప్రేమలే నేరమా ప్రియా ప్రియా... వలపు విరహమా ఓ నా ప్రియా...

మనసు మమతా ఆకాశమా... ఒక తారై నిలిచినా నీవెక్కడో...

కలలై పోయెను నా ప్రేమలో.. అలలై పొంగెను నా కన్నులో.. ॥ 2 ॥

మదికే అదితిగ రానేలనో... చలపైన అడగక పోనేలనో...

ఎదురు చూపుకు నిదరేది.. ఊగెను ఉసురె కన్నీరై..

మనసు వడిగిన మనసెక్కడో... నా పిలుపే అందని దూరాలలో...

కలలై పోయెను నా ప్రేమలో.. అలలై పొంగెను నా కన్నులో..

అనురాగానికి స్వరమేది.. సాగర ఘోషకు పెదవేది.. ॥ 2 ॥

ఎవరికి వారే ఎదురు పడి.. యదలు రగులు యడబాటులలో...

చివరికి దారే మెలికపడి.. నిను చేరగ నేనే సిలనైతిని...

ఎండమావిలో నావను నేయి.. నిట్టూర్పే నా తెర చాపలె...

కలలై పోయెను నా ప్రేమలో.. అలలై పొంగెను నా కన్నులో..

వెన్నెల మండిన వేదనలో.. కలువు పువ్వున కలతపడి.. ॥ 2 ॥

చేసిన బాసలు కలలై పోతే.. బతుకే మాయగ మిగులునని..

నీకై వెదికా కౌగిలినై.. నీడగ మారిన వలపులతో..

కలిసి ఉన్నాను ఆశలతోనను ఓదార్చ నీ పిలుపెన్నడో..

కలలై పోయెను నా ప్రేమలో.. అలలై పొంగెను నా కన్నులో.. ॥ 2 ॥

www.telugulyrics.org